


(గత సంచిక తరువాయి)

## సరస్వతీ వనం



వేదజ్ఞా వేదజననీ, విశ్వా విశ్వ విభావరీ ।
వరేణ్యా వాఙ్మయీ వృద్ధా విశిష్ట ప్రియకారిణీ ॥

విశ్వతో వదనా వ్యాప్తా, వ్యాపినీ వ్యాపకాత్మికా ।
వ్యాళఘ్నీ వ్యాళభూషాంగీ, విరజా వేదనాయికా ॥

### నీలోత్పల పుష్పం

ఈ సంచికలో తొమ్మిదవ పుష్పమైన నీలోత్పలం గురించిన విశేషాలను తెలుసుకొందాం.

| | | |
|---|---|---|
| శాస్త్రీయ నామాలు | : | Nymphaea / Nymphaea stellata |
| సంస్కృత నామాలు | : | ఇందీవర, కుముద, ఉత్పల, నీలోత్పల, నీల్‌కమల్ |
| ప్రాంతీయ నామాలు | : | ఇందీవరం, అల్లికాడ, కలువపువ్వు, నల్ల కలువ |
| ఆంగ్ల నామం | : | Indian Blue water Lilly, Blue Star water lilly |
| ఇతరభాషల్లో నామాలు | : | నీల్‌కమల్, కృష్ణ కమల్, నీలోఫర్. |

ఇది కొలను, చెరువుల్లోని నీటిపై తేలుతూ కనిపిస్తుంది. దీని







వేర్లు, దుంపచెరువు అడుగున వున్న మట్టిలో పాతుకొని వుంటాయి. దీని పువ్వులు తెలుపు. ఇంక ముదురు నుంచి లేత నీలం, గులాబి వర్ణాలను కలిగి వుంటుంది.

### ఔషధ గుణాలు

* నీలోత్పలం కాండం, దుంప, ఆకులు, పువ్వులు అన్నీ కూడా ఔషధగుణాలు కలిగి వున్నాయి.
* గిరిజనుల నాటువైద్యంలోనే కాకుండా, ఆయుర్వేదం సిద్ధ వైద్య విధానాల్లో దీన్ని విరివిగా వినియోగించడం చూడవచ్చు.
* ఈ నల్లకలువ మూత్రసంబంధ ఇబ్బందులను సరిచేయగల సామర్థ్యం కలిగి వుంది.
* స్త్రీలలో ఋతు సమస్యలు, తెల్ల బట్టలను నయం చేస్తుంది.
* దీనికి ఆంటీమైక్రోబయల్ గుణాలు వున్నట్లు తెలియవస్తోంది.
* ఆధునిక శాస్త్రీయ పద్ధతుల ద్వారా కొన్ని నిరూపితమవ్వగా, మరికొన్ని పరిశోధనా స్థాయిలో వున్నాయి.

**జాతీయ పుష్పం :** నీలోత్పలం శ్రీలంక జాతీయపుష్పం కాగా, బంగ్లాదేశ్ జాతీయపుష్పం నీలోత్పలంలోని తెల్లకలువ రకం.












ఉదయాన్నే చిలికిన వెన్న శ్రేష్ఠమైంది. బాల్యంలోనే కలిగిన భక్తి పవిత్రమైంది.

బంగ్లాదేశ్, శ్రీలంక దేశాల్లోని కరెన్సీ నోట్లు స్టాంపుల పైన ఇవి తప్పనిసరిగా వుంటాయని వేరే చెప్పనవసరం లేదు.











ఈ సందర్భంలో ప్రపంచంలోని వివిధ దేశాలవారు వినియోగిస్తున్న కలువపువ్వుల స్టాంపులను ఒకసారి వీక్షిద్దాం.

























































కలువపువ్వుల్లో కొన్ని వ్యత్యాసాలు, వైవిధ్యతలు, హైబ్రీడు రకాలు వున్నప్పటికీ మనం ముఖ్యంగా గమనించవలసింది ఏమనగా, దేశ విదేశాల్లో ఈ దివ్యపుష్పానికి వున్న ప్రాముఖ్యత, ఆదరణ.



అహంకారం అనేది తీయని విషం. అది నెమ్మదిగా మనిషిని పతనంవైపు నడిపిస్తుంది.

## కలువ కొలనులు

**థాయ్‌లాండ్‌లోని ఎర్రకలువల సముద్రం :** ఇది థాయ్‌లాండ్‌లోని ఒక పర్యాటక స్థలం. కనుచూపుమేర వరకు కనిపించే ఈ గులాబీరంగు కలువలు, ప్రకృతిమాత సృజనకు తార్కాణం. భూతలస్వర్గం అంటే ఇదేనేమో! ఈ కొలనులోని పువ్వులను అక్కడి బౌద్ధ దేవాలయాల్లో సమర్పిస్తూంటారు.










బంగ్లాదేశ్‌లో విరబూసిన కలువలు








శ్రీలంకలో పూజకు సిద్ధమైన కలువలు




**పువ్వుల సేకరణ :** కలువపువ్వులకు వివిధ పరిశ్రమల్లో వున్న వినియోగాన్ని అనుసరించి, దీనికి వాణిజ్యపరమైన ప్రాముఖ్యత కూడా వుంది. వీటిని పెద్ద పెట్టున మార్కెట్లో విక్రయిస్తూంటారు. ఎంతో మందికి దీనిపై జీవనోపాధి లభిస్తుంది. రోజు రోజుకీ కరుమరుగై పోతున్న చెరువులను, కలువలను కాపాడటం మన బాధ్యత. వచ్చే సంచికలో మరిన్ని విశేషాలను తెలుసుకొందాం. *(సశేషం)*